


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం 9, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

# మహిళల ఆశీస్సులతో పదేళ్ల చంద్రగ్రహణం వీడింది



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రూ.550 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,
- ఐలమ్మ విశ్వవిద్యాలయం విద్యార్థులు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో పోటీ పడాలని
- స్వయం సహాయక సంఘాల ద్వారా 1000ఎలక్ట్రిక్ బస్సులు

అక్షర విజేత, హైదరాబాద్:

ఆడబిడ్డలు తలుచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను సాధించడం కష్టం కాదని సీఎం రేవంత్ అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. హైదరాబాద్ కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. కొత్త భవనాల నిర్మాణం, చారిత్రక నిర్మాణాల పునరుద్ధరణతో సహా మొత్తం రూ.550 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను సీఎం రేవంత్ ప్రారంభించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా.. సికింద్రబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడ్డారని మహిళలు కోరుకున్న మార్పు ఇప్పుడు పరేడ్ గ్రౌండ్‌లో కనిపిస్తోందని అన్నారు.కేసీఆర్ పాలనకు, కాంగ్రెస్ పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

-మిగతా2లో

# తెలంగాణ హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడుదాం


- ఎంపిలకు డిప్యూటీ సిఎం భట్టి పిలుపు
- అందరూ ఒకే మాట మీద ఉంటేనే కేంద్రంపై వత్తిడి తేవచ్చు
- తెలంగాణ ఎంపీలతో మల్లు భట్టి విక్రమార్క సమావేశం
- కేంద్రం నుండి రావాల్సిన నిధులపై చర్చ
- హాజరైన అసదుద్దీన్ ఒవైసీ
- బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు గైర్హాజరు
- కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి సమస్యలను వివరించుదామన్న భట్టి



అక్షర విజేత, హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి మన సమస్యలను వివరించాలని ఆయన అన్నారు. ఉన్నత భావాలతో ఎంపీలతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కేంద్రం నుండి రావాల్సిన నిధుల కోసం పోరాడాల్సి ఉందని ఆయన అన్నారు. ప్రజాభవన్‌లో భట్టి అధ్యక్షతన నేడు తెలంగాణ ఎంపీల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా హాజరయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు గైర్హాజరయ్యారు.కేంద్రం వద్ద పెండింగులో ఉన్న బిల్లులపై ఈ సమావేశంలో చర్చించారు.

-మిగతా2లో



# ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మిగిలింది వేదనే

- మాజీ మంత్రి హరీశ్ రావు..
- 5 నెలల కాలంలో వారికి ఏం చేశారని వేడుకలు
- కోటీశ్వరలను చేస్తామంటూ
- కోతలు కోస్తూ కాలక్షేపం
- లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఎప్పుడిస్తారు
- ఆడపడుచులకు రూ.2500 ఎక్కడ
- పెళ్లి చేసుకుంటున్న జంటలకు తులం బంగారం ఏది
- మీ పాలన అంతా అరచేతిలో వైకుంఠం, అబద్ధాలు ప్రచారమే

వివరాలు 2లో..

# రూ.18,772 కోట్లతో రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగం



- రూ.6,280 కోట్లతో 285 కి.మీ జాతీయ రహదారులు
- కొత్త రహదారులకు త్వరలోనే ప్రారంభోత్సవం
- ఆర్ఆర్ఆర్ కు అంచనా వ్యయాం సిద్ధం
- చివరి దశలో హైవేలు, ఫ్లైఓవర్లు

వివరాలు 2లో..




# వైభవంగా.. లక్ష్మీనారసింహుడి తిరుకల్యాణం

అక్షర విజేత, హైదరాబాద్:

వేదమంత్రోచ్చారణలు.. మంగళవాయిద్యాలు.. కర్పూర కాంతుల నడుమ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవ తిరుకల్యాణ వేడుక కన్నుల పండువగా జరిగింది..సకల జగత్తుకూ కల్పవల్లి, పుణ్యాలరాశి

- భక్తుల హృదయాల్లో ఆధ్యాత్మిక వైభవం
- శ్రీ రామ అలంకరణలో నృసింహుడు
- గజవాహన శేవలో ఊరేగిన స్వామి వారు
- భక్తులతో కిక్కిరిసిన యాదగిరికొండ
- నమో నారసింహాయా అంటూ నామస్మరణ
- పకడ్బందీగా భారీ ఏర్పాట్లు





# తెలంగాణ హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడుదాం

మొత్తం దాదాపు 28 అంశాలపై సమావేశంలో చర్చించినట్లు భట్టి తెలిపారు. విభజన సమస్యలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ ఏకం కావాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

**సమయాభావం వల్లే రాలేకపోతున్నాం**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని, కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తో పాటు బిజెపి ఎంపిలందర్ని భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆయా నియోజకవర్గాల్లో ఇప్పటికే ఖరారైన కార్యక్రమాలు ఉండటంతో తాము రాలేమని కిషన్ రెడ్డి లేఖ ద్వారా సమాచారం ఇచ్చారు. అలాగే బిఆర్ ఎస్ పార్టీ సైతం ఆకస్మికంగా సమావేశం పెట్టడంతో హాజరుకాలేకపోతున్నామని , మరోసారిఇటువంటి సమావేశం నిర్వహిస్తే ముందుగానే సమాచారం ఇవ్వాలని భట్టిని ఆ పార్టీ కోరింది.

# రూ.18,772 కోట్లతో రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగం

అక్షర విజేత, హైదరాబాద్:

తెలంగాణ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 10 జాతీయ రహదారులను పూర్తి చేశామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. తెలంగాణ అభివృద్ధికి అన్ని విధాల కట్టుబడి ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.ఈరోజు (శనివారం) హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి, రూ.6,280 కోట్లతో 285 కి.మీ. కొత్త జాతీయ రహదారులను నిర్మించామని స్పష్టం చేశారు. ఇప్పటికే పూర్తయిన రోడ్లను త్వరలో ప్రారంభిస్తామని కిషన్ రెడ్డి ప్రకటించారు. ప్రారంభోత్సవానికి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ హాజరవుతారని ఆయన అన్నారు.

**ఆర్ఆర్ఆర్ కు అంచనా వ్యయాం సిద్ధం**

మరోవైపు, రేవంత్ సర్కార్ ప్రతిష్టాత్మక చేపట్టిన రీజినల్ రింగ్ రోడ్ గురించి మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించానని కిషన్ రెడ్డి అన్నారు. ఆర్థిక విషయంలో ఇంకా త్రిసభ్య ఒప్పందం కుదరలేదని కిషన్ రెడ్డి తెలిపారు.ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి రూ.18,772 కోట్లు ఖర్చవుతుందని అధికారులు అంచనా వేశారని దీనికి సంబంధించిన అంచనా వ్యయాన్ని ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్ నోట్ కూడా సిద్ధమవుతోందని కిషన్ రెడ్డి తెలిపారు.

**చివరి దశలో హైవేలు, ఫ్లైఓవర్లు**

ఆరాంఘర్ నుండి శంషాబాద్ వరకు ఆరు లేన్ల హైవే ఇప్పటికే పూర్తయిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే వారికి సిగ్నల్ ఫ్రీ రోడ్డు కూడా పూర్తయిందని ఆయన అన్నారు.బిహెచ్ఇఎస్ ఫ్లైఓవర్ కూడా చివరి దశకు చేరుకుందని, వచ్చే నెలలో పూర్తవుతుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బిహెచ్ఇఎల్ ఫ్లైఓవర్ పూర్తయిన తర్వాత కూకట్‌పల్లి-పటాన్‌చెరు మధ్య ట్రాఫిక్ కంట్రోల్ అవుతుందని కిషన్ రెడ్డి తెలిపారు.కాగా, పదేళ్లలో కేంద్రం ప్రభుత్వం తెలంగాణకు రూ.10 లక్షల కోట్లు ఖర్చు చేసిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి చిత్తశుద్ధి, అంకితభావంతో కృషి చేస్తూనే ఉంటుందని కిషన్ రెడ్డి మరోసారి ఉద్ఘాటించారు.

# ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మిగిలింది వేదనే

అక్షర విజేత, హైదరాబాద్:

ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు వేదనే మిగిలిందన్నారు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు.. మహిళలను కోటీశ్వరులను కాదు, కనీసం లక్షాధికారులుగా చెయ్యని చేతగాని సర్కారు మీదని దుయ్యబట్టారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.. లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఎప్పుడిస్తారు, ఆడపడుచులకు రూ.2500 ఎక్కడ,

పెళ్లి చేసుకుంటున్న జంటలకు తులం బంగారం ఏది అంటూ ప్రశ్నలు కురిపించారు. ఏడాదిన్నర పాలనలో కాంగ్రెస్ చేసిన మోసానికిగాను ఇవాళ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదికగా జరిగే మహిళా దినోత్సవ వేడుకల్లో యావత్ కాంగ్రెస్ పార్టీ తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పి కోతలు కోసిన రేవంత్ రెడ్డి ఈ ఏడాదిన్నర పాలనలో మహిళలను వంచించారని ధ్వజమెత్తారు. ఏటా 20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టారు. చేసింది గోరంత, చెప్పుకునేది కొండంత అన్నట్లుంది కాంగ్రెస్ తీరు ఉంది. డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇచ్చిన సమాధానం ప్రకారం, సుమారు రూ.5 వేల కోట్ల వడ్డీ లేని రుణాల బకాయి ఉందని, బకాయిలే చెల్లించని కాంగ్రెస్ ప్రభుత్వం, ఐదేళ్లలో లక్ష కోట్ల రుణాలు ఎలా ఇస్తుందని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల మహిళలు కోటీశ్వరులు కాదు అప్పుల పాలయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. మహిళలకు ప్రతి నెల రూ. 2500 ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో మొట్ట మొదటి హామీగా చెప్పి ఏడాదిన్నరగా అమలు చేయని రేవంత్ సర్కారు ఈరోజు ఇందిరా మహిళా శక్తి పేరిట వేడుకలు నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. ఈ ప్రభుత్వానికి నిజంగా మహిళల పట్ల గౌరవం, వారి సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉంటే నేడు జరిగే ఇందిరా మహిళా శక్తి వేడుకల్లో మహిళలకు ఇచ్చిన హామీల అమలు ఖచ్చితమైన తేదీలను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

**అరచేతిలో వైకుంఠం, అబద్ధాలు ప్రచారం:**

రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, చేతలు మాత్రం గడప దాటవు అని మరోసారి నిరూపితమైందని గ్యారెంటీలు, 420 హామీలు అని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్లే రేవంతు సర్కారు మహిళలను దారుణంగా వంచించిందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, కేసీఆర్ మహిళా సంక్షేమం, సాధికారత, స్వయం సమృద్ధి కోసం ప్రారంభించిన పథకాలకు మంగళం పాడారన్నారు. పెరిగిన క్రైం రేటుతో ఆడబిడ్డలకు భద్రత కరువైందని, నోటిఫికేషన్లు రాక యువతుల ఉద్యోగ కలల సాకారం ప్రశ్నార్థక మైందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయకుండా ఇన్నాళ్లు కాలం వెల్లదీశారు. ఇప్పుడేమో అన్నీ చేసినట్లు, మహిళలను కోటీశ్వరులను చేసినట్లు కోట్లు ఖర్చు చేసి ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఎన్నికలకు ముందు అరచేతిలో వైకుంఠం, అధికారంలోకి వచ్చాక అబద్ధాలు ప్రచారం చేసుకుంటం అన్నట్లుంది కాంగ్రెస్ వైఖరి ఉందన్నారు.

# మహిళల ఆశీస్సులతో పదేళ్ల చంద్రగ్రహణం వీడింది

ఆడబిడ్డలు ఆశీస్సులతోనే తెలంగాణలో చంద్రగ్రహణం తొలగిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఐలమ్మ విశ్వవిద్యాలయం విద్యార్థులు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో పోటీ పడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. అవకాశం దొరికితే మహిళలు తమను తాము నిరూపించు కుంటున్నారని, వారిని ప్రోత్సహించడానికి తమ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని ఆయన అన్నారు.వ్యాపారంగంలో అదానీ, అంబానీలతో రాష్ట్ర మహిళలు పోటీ పడే విధంగా తీర్చిదిద్దుతున్నామని ప్రకటించారు. మహిళల అభివృద్ధి కోసమే స్వయం సహాయక సంఘాల ద్వారా 1000ఎలక్ట్రిక్ బస్సులు కొని ఆర్టీసీకి ఇస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో వెయ్యి మంది ఆడబిడ్డలు ఆర్టీసీ బస్సులకు ఓనర్లు కాబోతున్నారని తెలిపారు. మహిళా సంఘాలు కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా చేస్తామన్నారు. 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. పాఠశాలల నిర్వహణ, బడి పిల్లలకు కోటి 30లక్షల జతల యూనిఫామ్ కుట్టించే పని మహిళలకే అప్పగించాం అని తెలిపారు. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు కేటాయించాం.సోలార్ ఉత్పత్తిలో అంబానీ, ఆదానీలతో మన ఆడబిడ్డలు పోటీ పడేలా తయారవుతారని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం సీతక్క, కొండా సురేఖ పనిచేస్తున్నారు. ఇందిరమ్మ, ప్రతిభా పాటిల్, సోనియమ్మ ఆశీర్వాదంతో ప్రియాంక గాంధీ కూడా చట్టసభలో ఉందని తెలిపారు.



కార్యక్రమానికి మంత్రి పొన్నం, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతా రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. శంకుస్థాపన అనంతరం ముఖ్యమంత్రి పెరేడ్ గ్రౌండ్?లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్లారు.

# వైభవంగా.. లక్ష్మీనారసింహుడి తిరుకల్యాణం



అయిన అమ్మవారికి మాంగల్యధారణ మహెూన్నతంగా జరిగింది. యాదాద్రి కొండపై ఓం నమో నారసింహాయ అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నామస్మరణలు మిన్నంటాయి.. స్వామి వారి కల్యాణం అందర్నీ ఆనంద పారవశ్యంతో నిండగా, అపూర్వ ఘట్టం భక్త హృదయాల్లో ఆధ్యాత్మిక వైభవాన్ని నింపింది. స్వర్ణాభరణాలతో అలంకరించిన ఉత్సవమూర్తులను వేదిక వద్ద కొలువుదీర్చినది మొదలు జరిగిన ప్రతి ఘట్టం పరమార్థంతో నిండి మనోహరంగా అలరించింది.

**బ్రహ్మ ముహూర్తంలో నారసింహుడి కళ్యాణం..**

యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణ మహెూత్సవం కన్నుల పండువగా సాగింది. కొండపైన ఉత్తర ముఖ ద్వారంలోని రథ మండపం వద్ద ఏర్పాటు చేసిన కల్యాణ మండపంపై కల్యాణ ఘట్టాన్ని రాత్రి ఘనంగా నిర్వహించారు. మొదటగా ప్రధానాలయలో రాత్రి 8.45 గంటలకు గజ వాహన సేవపై స్వామివారు పెళ్లి కొడుకుగా ముస్తాబై మాఢ వీధుల్లో ఊరేగుతూ మండపానికి చేరుకున్నారు. ఆగమ శాస్త్రం ప్రకారం స్వామివారి కల్యాణ వేడుకలను నిర్వహించారు. విశ్వక్సేనుడికి తొలిపూజలతో ప్రారంభమై స్వామికి యజ్ఞోపవీతధారణ జరిపి పాదప్రక్షాళన గావించారు. స్వామి, అమ్మవార్లను జీలకర్ర బెల్లంతో అలంకరించి మాంగళ్య పూజ తంతు నిర్వహించారు.వేదపండితుల మంత్రోచ్ఛారణలు, వేదపారాయణాలు, మంగళవాయిద్యాల కరతాళ ధ్వనుల మధ్య ముల్లోకాది దేవతలు చూస్తుండగా బ్రహ్మముహూర్తంలో నారసింహుడు మహాలక్ష్మీ అమ్మవారి మెడలో మాంగళ్యధారణ చేశారు. ఆ సమయంలో ఆలయ ప్రాంగణం నమో నారసింహ, జై నారసింహ, గోవిందా నామస్మరణతో మార్మోగింది.మాంగళ్యధారణ జరిగిన తర్వాత భక్తులు దర్శించుకునే విధంగా కల్యాణమూర్తులు, కల్యాణ లక్ష్మీనృసింహులను అధిష్టింపజేశారు. స్వామిఅమ్మవార్ల కల్యాణ ఘట్టాన్ని తిలకించిన భక్తులు తమ జన్మ ధన్యమైందని భావిస్తూ ఆనందపరవశులైనారు. సమస్త దేవతలు, మహర్షులు, ప్రకృతిలోని ప్రాణకోటి మొత్తం ఈ కల్యాణ వేడుకను తనివితీరా వీక్షించి పరవశించారని వేదపండితులు భక్తులకు ప్రవచించారు. లోక కల్యాణం, జగత్ రక్షణ కోసం స్వామివారు లక్ష్మీదేవి మెడలో మంగళసూత్రధారణ గావించారని, స్వామివారి కరుణాకటాక్షములు అమ్మవారితో పాటు సమస్త లోకాలు సంతరిస్తాయని అర్చకులు వివరించారు.

**కల్యాణంలో భారీ ఏర్పాట్లు..**

శ్రీ లక్ష్మీ నరసింహుడి కల్యాణ వేడుకల ఉత్సవాల్లో భాగంగా యాదగిరికొండను ముస్తాబు చేశారు. కొండ చుట్టూ విద్యుద్దీపాలతో ధగధగలాడింది. నృసింహుడి క్షేత్రం స్వర్ణ శోభితను సంతరించుకుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. స్వామి వారి కల్యాణం తిలకించేందుకు భక్తులు కూర్చునేందుకు కుర్చీలు, వీక్షించేందుకు ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఇబ్బందులు లేకుండా కొండ కింద పార్కింగ్ పాయింట్లు పెట్టారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. భక్తుల తాకిడి, శాంతి భద్రతల నేపథ్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.


**గజవాహన శేవలో స్వామి వారు..**

గజ వాహన శేవ లో శ్రీస్వామి వారిని అమ్మవారలను ఆలంకరించి బ్రహ్మోత్సవ తిరు కళ్యాణ మహెూత్సవమును ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు, అర్చక బృందం, పారాయణికులు అత్యంత వైభవముగా నిర్వహించారు.

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహెూత్సవము జగత్ కళ్యాణ కారకమని వివరించారు.స్వామి వారు గజవాహనారూడుడై కళ్యాణ మండపమునకు విచ్చేసారు.ఆర్చక స్వాములు స్వామి వారిని, అమ్మవారలను ఎదురు, ఎదురుగా వేంచేపు చేసి విష్వక్సేన ఆరాధన మొదలుకొని కళ్యాణము వరకు వేడుకలను నిర్వహించారు.







## రెడ్ క్రాస్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

"యాత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తంత్ర దేవతా" మార్చి 8 ఒక చారిత్రాత్మక ప్రాధాన్యత గల రోజు విశ్వవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని రెడ్ క్రాస్ చైర్మన్ బుస్సా ఆంజనేయులు అన్నారు. శనివారం నగరంలోనో ఖలీల్ వాడి లో రెడ్ క్రాస్ లో సేవలు అందిస్తున్న మహిళా ఉద్యోగులకు గణంత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మగా మనకు జన్మనిచ్చి , అక్కగా , చెల్లిగా ప్రేమను పంచి భార్యగా తన జీవితాన్నే ధారపోసి ,బిడ్డగా అనురాగం పంచుతూ , వివిధ వృత్తులలో , వివిధ రంగాలలో అన్నిట్లో చేదోడువాదోడుగా రాణిస్తున్నారు ,భారతదేశంలో స్త్రీలను కాచుకోవడంలో చట్టాలను మించినవి మరేవీ కానరావన్నారు. భారతీయ సంవిధానంలోని ప్రతి అంశం కూడా మహిళలకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ రూపుదిద్దుకుందన్నారు. ఈ విషయమై మహిళలు సంపూర్ణమైన అవగాహనను కలిగి ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్ ,కోశాధికారి కరిపే రవీందర్ ,జిల్లా కార్యదర్శి గోక అరుణ్ బాబు ,నిజామాబాదు డివిషనల్ చైర్మన్ డా.శ్రీశైలం ,బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డా.రాజేష్ ,పీ.ర్.ఓ బొద్దుల రామకృష్ణ, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 10 నుండి ఇంటర్ సంస్కృతం మూల్యాంకనం ప్రారంభం.

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

మార్చి 10వ తేదీ నుండి ఇంటర్ సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభమవుతుందని జిల్లా ఇంటర్ విద్యా ఆధికారి తిరుమలపుడి రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ జిల్లా విద్య అధికారి కార్యాలయం లోని మూల్యాంకన కేంద్రంలో సంస్కృతం బోధించే అధ్యాపకులు అందరూ ఉదయం తొమ్మిదిన్నర గంటలకు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అన్ని ప్రైవేట్ కళాశాలలో సంస్కృతం బోధిస్తున్న అధ్యాపకులు వెంటనే తమ కాలేజ్ లాగిన్ ల నుండి నియామక పత్రాలను ప్రింట్ తీసుకొని పదవ తేదీన మూల్యాంకన కేంద్రంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. మూల్యాంకనం చేసేందుకు అధ్యాపకులను వెంటనే ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు రిలీవ్ చేయాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు.సంస్కృతం బోధించే అధ్యాపకులను వెంటనే రిలీవ్ చేయని కళాశాలల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ల పై ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్య అధికారి స్పష్టం చేశారు.

## సమానత్వం కోసం ఉద్యమించాలి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

స్త్రీ లేనిదే జననం లేదు, స్త్రీ లేనిదే సృష్టి లేదని అలాంటి స్త్రీ నేటికీ సమానత్వాన్ని అందుకోలేకపోతున్నదని, ఆమె పట్ల ఆధునిక యుగంలోనూ అడుగడుగునా అవమానం వివక్షత కొనసాగుతున్నదని విద్యావేత్త డాక్టర్ నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో శనివారం మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవనంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళలు తమకు ఓటు హక్కు కావాలని, సమాన పనికి సమాన వేతనం, పని గంటలు తగ్గించాలని పోరాటం చేసిన ఫలితంగా మహిళా దినోత్సవం వచ్చిందని ఆయన అన్నారు. జిల్లా నాయకులు ఈ.వి.ఎల్ నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభలోజన విజ్ఞానవేదిక నాయకులు విజయానందరావు మాట్లాడుతూ మహిళలు అంటే కేవలం వంటింటికే పరిమితం కాదని, అనేక రంగాల్లో తాము సైతం మగ వారితో సమానంగా రాణిస్తున్నారని అన్నారు. జిల్లా నాయకులు నరేందర్ మాట్లాడుతూ ఆమె అడుగడుగునా అవమానాలను ఎదుర్కొంటుందని, శతాబ్దాల కాలంగా సమానత్వ సాధనకై వివిధ ఆర్థిక, రాజకీయ రంగాలలో మహిళలు సాధించిన విజయానికి ఇది ప్రతీకని అంతర్జాతీయంగా ఏంతో ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. మనదేశంలో మహిళలకు నాటి నుండి నేటిదాకా పనికి గుర్తింపు, విలువ కట్టని సమాజం ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పలువరు మహిళలను ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో పుష్పవల్లి, దీన సుజాన, స్వర్ణలత, ఎలిజిబెత్, కళావతి, శిర్ప హనుమాన్లు, ఎస్ ప్రసాదరావు, భోజారావు , రామ్మోహన్ , మదన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 24మందికి రూ.24,500/- వేల జరిమానా

**అక్షర విజేత సిద్ధిపేట**

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 24 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శనివారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు,న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 24 మందికి ? 24,500/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

**రాయారావు విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఉత్తమ మహిళా పురస్కారాలు**
**పలువురు మహిళలకు దక్కిన పురస్కారాలు**

**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ టి పి టి ఎఫ్ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాటల రచయిత, స్వరకర్త గాయకుడు రాయారావు విశ్వేశ్వర్ రావు మరియు వారి అక్క, చెల్లెళ్ళు మరియు కుటుంబ సభ్యుల సహకారంతో వారి మాతృమూర్తి కీర్తిశేషులు. రాయారావు విజయలక్ష్మి జ్ఞాపకార్థం వారి పేరిట సమాజంలో వివిధ రంగాలలో గుర్తింపు పొందిన ఆరుగురు మహిళామణులకు ఉత్తమ మహిళా పురస్కారాలు 2025 కు గాను అందించారు.పురస్కారాలు పొందినవారు, చాడ పద్మ, కొరిడె హరిణా పవన్, అష్టకాల శారద, ఉప్పల మాధవి, బ్రహ్మాండం



గాయత్రీ రమణమూర్తి, డాక్టర్ జంపన శ్రీసంధ్యా దేవి.

సంధాన కర్తగా రాయారావు యువ గాయకురాలు శివాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, స్వావలంబనతో సమాజంలోని అన్ని పరిస్థితులను ధీటుగా ఎదుర్కొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు.మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్ సీ రాజమౌళి మాట్లాడుతూ మగువ సృష్టికి మూలం, మహిళలను గౌరవించడం మన విధి అని అన్నారు. పురస్కారాలు పొందిన మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన విశ్వేశ్వర్ రావును అభినందించారు. కార్యక్రమ నిర్వాహకులు రాయారావు విశ్వేశ్వర్ రావు మాట్లాడుతూ మా మాతృమూర్తి పేరిట దాదాపు 48 మందిని ఎంచుకొని అందులో వారి అమ్మ,నాన్నలకు ఉన్న గొప్ప లక్షణాలను దృష్టిలో పెట్టుకొని ఆరుగురు మహిళలను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బండారు రామ్మోహనరావు,రాజేశ్వర్ రావు, ఉప్పల మెట్టయ్య,స్వర్గం చంద్రయ్య,అరుణ,వసంత లక్ష్మి, మంజుల, వంటేరు ఉమ,లయన్స్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తోట్ల ఎల్లమ్మ తల్లి కటాక్షంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**ఆలయ నిర్మాణ కర్త జగ్గరి రత్నారెడ్డి**
**ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే ఆనంద్**
**సామూహిక హెూమంలో పాల్గొన్న పలువురు దంపతులు**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

తోట్ల ఎల్లమ్మ తల్లి కటాక్షంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆలయ నిర్మాణ కర్త జగ్గరి రత్నారెడ్డి అన్నారు. శనివారం తోట్ల ఎల్లమ్మ ప్రారంభోత్సవంలో భాగంగా రెండవ రోజు శనివారం ఆవాహిత పూజ, నవగ్రహ ఆహ్వానం, శయ్యాదివాసం, పుష్పాది వాసం, నవగ్రహ హెూమం, వాస్తు ప్రతిష్ట హెూమాలు, సామూహిక హెూమాలు నిర్వహించారు. తోట్ల ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హాజరై తీర్థప్రసాదాలను స్వీకరించారు.



అనంతరం హారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో జగ్గరి వెంకట్ రెడ్డి దంపతులు, జగ్గరి భరత్ రెడ్డి దంపతులు, మాజీ కౌన్సిలర్ అనంత్ రెడ్డి దంపతులు, చంద్రశేఖర్ రెడ్డి దంపతులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్, మాజీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ మేక చంద్రశేఖర్ రెడ్డి, కోస్నం వేణుగోపాల్ రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- వికలాంగుల కళాకారులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
- మగవారితో సమానంగా మహిళలు ఎదగాలి
- మహిళ లేనిదే సృష్టి లేదు
- మహిళలపై వేధింపులు ఆగాలి
- మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి
- వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్య వంశీ

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

వికలాంగుల కళాకారులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్య వంశీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మగవారితో సమానంగా సకలాంగులతో పాటు వికలాంగులు కూడా అన్ని రంగాలలో రాణించాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. దివ్యాంగులకు సమాజంలో సమున్నత స్థానం లభించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆమె సూచించారు. దివ్యాంగురాలైన 8 ఏళ్ల బాలికపై అత్యాచారం జరగడం శోచనీయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు నివారణకై ప్రతి వ్యక్తి తనవంతు పాత్ర పోషించాలని ఆమె హితవు పలికారు. దివ్యాంగులను చిన్నచూపు చూడకూడదని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు శ్యాంప్రసాద్ ముదిరాజ్, జంగయ్య, రాజు, ఎం ఎస్ పి మహిళా జిల్లా అధ్యక్షురాలు పుష్పరాణి మాదిగ, తదితర దివ్యాంగులు పాల్గొన్నారు.



# మహిళల విద్యార్థినీల రక్షణకై కఠిన చట్టాలు అమలు కావాలి

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ ప్రతిమా రాజ్




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుంటూ ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా ప్రెస్ క్లబ్ లో సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాలా ప్రముఖ మహిళ నారీమణులను ఆహ్వానించారు. నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రి మాజీ సూపరింటెండెంట్, ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం వీరలక్ష్మి, సీతాదేవి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు రక్షణ కు సంబంధించి కరాటే శిక్షణ ఇస్తున్నటువంటి మాస్టర్ ల ద్వారా సలహాలు, సూచనలు,అదేవిధంగా మహిళల విద్యార్థినుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, సమాజంలో అంతా త్వరగా ఎవరిని నమ్మి మోసపోవద్దని కష్టాల్ని ఇష్టాలు చేసుకొని సమయపాలన పాటించి చదువును కొనసాగించినట్లయితే అనుకున్న లక్ష్యాన్ని చేకూరుతారని వారు సందేశాలు అందించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కమిటీ గర్ల్స్ అధ్యక్షురాలు మేఘన, సహాయ కార్యదర్శి అప్పు, ఉపాధ్యక్షురాలు వల్లి, అదేవిధంగా కోశాధికారి ప్రవళిక, విద్యార్థులు పాల్గొన్నారు.




# చొప్పదండి పట్టణంలో చలివేంద్రం ప్రారంభించిన ఎస్సై గొల్లపెల్లి అనూష





అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి పట్టణంలోని ప్రధాన రహదారి మార్గంలో చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ను చొప్పదండి ఎస్సై గొల్లపల్లి అనూష ప్రారంభించారు. శనివారం మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎస్సై కి యూత్ సభ్యులు పూల బొకేతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది మిత్రులు కలిసి గత 5 సంవత్సరాలుగా ఇలాంటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని, నిత్యం పరిసర గ్రామాల నుంచి చొప్పదండి పట్టణానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అనంతరం ఉ కార్యక్రమంలో ఈ రోజు దాత నిజానపురం చందు సహకారంతో 300 మందికి మజ్జిగ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మహేశుని మల్లేశం, జిట్టా కుమార్, మహమ్మద్ చాంద్ పాషా, ఎలిగేటి చంద్రశేఖర్, చిట్యాల శ్రీకాంత్, గంగు రాజు, పొన్నం శ్రీనివాస్, రిషి, మహమ్మద్ సిద్దిక్ అలీ, మహబూబ్ ఖాన్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# స్క్రాప్ షాప్ యజమానులతో సిసిఎస్ ఏసిపి యాదగిరి సమీక్ష సమావేశం



అక్షర విజేత సిద్ధిపేట

సిసిఎస్ ఏసిపి యాదగిరి మాట్లాడుతూ ఎవరైనా దొంగ సొత్తును తీసుకొని వస్తే కొనవద్దని సూచించారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో ట్రాన్స్ఫారం పగలగొట్టి కాపర్ వైర్ తీసుకొని వెళ్లి దొంగలు దొంగతనంగా అమ్ముతున్నారని సమాచారం ఉన్నదని అలాంటి దొంగ సొత్తును కొనవద్దని సూచించారు. మరియు సెంట్రింగ్ డబ్బాలు కూడా జిల్లాలో అక్కడక్కడ దొంగతనాలు జరుగుతున్నాయని వాటిని కూడా కొనవద్దని తెలిపారు ఇవే కాకుండా మరే ఇతర దొంగ వస్తువులను ఎవరు తెచ్చిన కొనుగోలు చేయవద్దని ఎవరైనా వచ్చి కాపర్ వైర్ సెంట్రింగ్ డబ్బాలు మరే ఇతర వస్తువులు కొనమని బలవంతం చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ 100 కు కాల్ చేసి తెలుపాలని సూచించారు.
సమాచారమిచ్చిన షాపు యజమానుల పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఇతరులకు పనికివచ్చే ఏ వస్తువును కూడా కొనవద్దని సూచించారు. అమ్మడానికి వచ్చిన వారి యొక్క వివరాలు తెలుసుకొనే బాధ్యత షాపు యజమానులపై ఉందని తెలిపారు. షాపు యజమానులు డబ్బులకు ఆశపడి సెంట్రింగ్ డబ్బాలు ,కాపర్ వైర్,, అల్యూమినియం వైర్, ఇతర పనికి వచ్చే వస్తువులను కొనుగోలు చేసినచో షాపు యజమానులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. పోలీసుల సలహాలు సూచనలు పాటించి వ్యాపారం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ సీఐ అంజయ్య, సిసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# చొప్పదండి పట్టణ కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



అక్షర విజేత,చొప్పదండి :

చొప్పదండి పట్టణంలోకాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూపాశ్యాం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికిజిల్లా కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప మాట్లాడుతూ చొప్పదండి పట్టణ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు వివిధ రంగాలకు చెందినటువంటి మహిళలను గౌరవించడం,అలాగే వివిధ రంగాల్లో పనిచేస్తున్నటువంటి మహిళలు కృషి చేస్తున్న విధానం ఎంతగానో రేపటి సమాజానికి ఉపయోగపడుతుందన్నారు.మహిళలు అన్ని రంగాలలో ఉంటూ వారి జీవన విధానాన్ని రోజురోజుకు మెరుగుపరచుకొని మహిళల అభ్యున్నతికి పాటుపడే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. గతంలో ఈ దేశం కోసం వీరవనితలు మహిళలు వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క మహిళపై ఉందని,ఒక ఇంట్లో ఒక ఇల్లాలు ఏ విధంగా అయితే తన ఇంటిని చక్కదిద్దుతుందో మహిళలు కూడా ఈ దేశ పురోగతికి ఎంతగానో కృషి కృషి చేయాలని రాజకీయంగా, విద్యా, ఉద్యోగ,రంగాలలో రాణించాలని అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 33 శాతం మహిళా బిల్లులో బీసీ మహిళలకి సబ్ కోటా కూడా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ఐకేపీ ఏపీఎం నార్మధ , ఎస్సై అనూష , డాక్టర్ ప్రీతీ మెప్మా లు, మండల సంఖ్య సభ్యులు అధ్యక్షులు, ఆశలు, అంగన్వాడీ టీచర్స్ వివిధ సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు



## పాత్రికేయులకు సన్మానం



అక్షర విజేత,చొప్పదండి:

ప్రజలు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేసే పాత్రికేయుల పాత్ర ప్రశంసనీయమని జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప శ్యామ్ కుమార్ అన్నారు. స్థానిక ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థికపరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ పాత్రికేయులు సమాజసేవ చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా పాత్రికేయులు ఆరెల్లి శ్రీనివాస్ ప్రజా జ్యోతి , కందుల స్కైలాబ్ తెలుగు ప్రభ, ఉడుత గుణశేఖర్ అక్షర విజేత , గొల్లపల్లి సతీష్ కుమార్ జన ప్రజావాణి లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఎస్సై అనూష, ఐకెపి ఎపిఎం నర్మద, డాక్టర్ ప్రీతి, మెప్మాలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, మండల సమాఖ్య సభ్యులు, వివిధ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## మహిళా ఎస్సై కి సన్మానం

అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి పట్టణంలోమహిళా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక పోలీస్ స్టేషన్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ అనూష కి, సిబ్బందికి సన్మానం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దసాని రంగన్న, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, నల్లాల అఖిల్, గుండేటి విజయ్, గుర్రం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గీర్వాణి పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలు అందుకుంటారని ఎక్కడ స్త్రీలు గౌరవించబడరో అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైనా ఫలించవని, ప్రతి సంవత్సరం ఏదో ఒక ఇతివృత్తం(థీం) తో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారని, పురుషులకంటే మహిళలు తామేమి తక్కువ కాదని అన్ని రంగాల్లో ముందుండాలని, సమాజంలో వారికి మంచి గుర్తింపు ఇవ్వాలని మహిళల గురించి చాటి చెప్పడం జరిగింది . ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత కు తన తోటి ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులందరు ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు సిరిపురం శ్రీనివాస్ ఉపాధ్యాయులు సుమలత ,సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, సంజన అనూష,వనజ, యోగ వస్టర్ సత్తినేని శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ఉమెన్స్ హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్నేహ సొసైటీ స్కూల్ లో 80మంది విద్యార్థులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఆయాలను సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి మాట్లాడుతూ మహిళా దినోత్సవం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం, విద్యార్థులకు బిస్కెట్లు, స్వీటులు పంచడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో ఉమెన్స్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో సభ్యులు కలిసి నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మహిళా ఉపాధ్యాయినులు సిహెచ్. వరలక్ష్మి, సుచరిత, సునీత, సుజని, ప్రయాగ, ధనలక్ష్మి పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు డిసిసి అధ్యక్షుడి పరామర్శ



అక్షరవిజేత మామడ:

రోడ్డు ప్రమాదం లో గాయపడిన మండల కేంద్రంలో ని చిన్నయ్య కుటుంబాన్ని మండలంలోని కొర్టికల్ గ్రామంలో అనారోగ్యం తో అకాలమరణం చెందిన దేవోల్ల రాజు (పంచాయతీ సెక్రటరీ) కుటుంబ సభ్యులను నల్దుర్తి గ్రామానికి చెందిన దొంతుల.శంకర్ కుతురు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన రొడ్డ గణేష్ రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని నిర్మల్ డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు శనివారం పరామర్శించారు ఈ సందర్భంగా మృతి కి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.వాళ్ళ కుటుంబాలను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఏనుగు లింగారెడ్డి,మాజీ ఎంపీటీసీ పడాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ బాపయ్య, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు శ్రీనివాస్. నాయకులు నారాయణ, వికాస్ రెడ్డి,వెంకటేష్,రవి. జీవన్,రాజేశ్వర్ తదితరులు వున్నారు.

# బిచ్కుందలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది కవాతు

## ప్రజలకు మేమున్నామని భరోసా కల్పించడానికే కవాతు నిర్వహించాం సిఐ జగడం నరేష్





కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో శనివారం సీఐ జగడం నరేష్ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది పెద్ద ఎత్తున ఆయుధాలతో ఫాల్కన్ వాహనంతో కవాతు నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తా మీదుగా కమ్మర్ గుడి వరకు రాపిడ్ ఫోర్స్ సిబ్బంది కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ సిబ్బంది మాట్లాడుతూ ఎప్పుడైనా మండలాలలో, గ్రామాలలో శాంతి భద్రతల సమస్యలు, మత ఘర్షణలు లాంటివి జరిగితే బెటాలియన్ బలగాలు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితులను అదుపు చేయడంలో స్థానిక పోలీసులకు సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్ టిపి బగేల్, ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు, 40 మంది రాపిడ్ ఫోర్స్ సిబ్బంది, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిచ్కుంద మండల మున్నూరు కాపు యువజన అధ్యక్షునిగా శెట్పల్లి విష్ణు ఎన్నిక

## మున్నూరు కాపు మండల మహిళా, రైతు అధ్యక్షులు ఎన్నిక





అక్షర విజేత బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల మున్నూరు కాపు యువజన నూతన అధ్యక్షునిగా శెట్టిపల్లి విష్ణు ను ఏకగ్రీవంగా మున్నూరు కాపు సంఘం నాయకులు ఎన్నుకున్నారు. అనంతరం మున్నూరు కాపు మండల మహిళా అధ్యక్షురాలుగా తోట అనూయ, మున్నూరు కాపు మండల రైతు అధ్యక్షునిగా దర్పల్ అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి, మున్నూరు కాపు సంఘం నాయకుల అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామన్నారు. మా మీద నమ్మకం ఉంచి మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దర్పల్ సంతోష్, గ్రామ అధ్యక్షులు సాయిని అశోక్, గౌరవ అధ్యక్షులు నాల్చూర్ రాజు, దడ్డి నాగ్నాథ్, సోపాన్ సార్, బిచ్కుంద మండల మున్నూరు కాపు సంఘం నాయకులు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుత నిర్మాణం కోటగుళ్లశిల్ప సంపద ముగ్దుల్ని చేస్తుంది

## పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ విద్యార్థులు

అక్షర విజేత ,గణపురం:

గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్ళు దేవాలయ నిర్మాణం ఎంతో అద్భుతమని పొట్టి శ్రీరాములుతెలుగువిశ్వవిద్యాలయం విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాకతీయుల శిల్పకళ వైభవ సముదాయం కోటగుళ్ల ను శనివారం హైదరాబాదు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం చరిత్ర, సాంస్కృతి, పర్యాటకశాఖ, తెలుగు శాఖ విద్యార్థులు 40 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎంఏ శ్రీనివాసన్, ఈ యాదగిరి గౌడ్ నేతృత్వంలో సందర్శించి అధ్యయనం చేశారు.చరిత్రను తెలుసుకోవడం వాటిని పరిరక్షించి భావితరాలకు అందించడం కోసం తాము రెండు రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాకతీయుల కట్టడాలను సందర్శించి అధ్యయనం చేస్తున్నట్లు ప్రొఫెసర్లు తెలిపారు. ట్రిపుల్ టి నగరం టౌన్, టెంపుల్ ట్యాంక్ గా కాకతీయుల కాలంలో గణపురం వైభవోపేతంగా విలసిల్లిందని, కాకతీయుల నిర్మాణాల్లో ఘణపేశ్వరాలయ సముదాయం కోటగుళ్ళు ఎంతగానో ప్రాశస్త్యాన్ని పొందాయని, చారిత్రక గణపురం, గణపేశ్వరాలయ సముదాయం, గణప సముద్రాల చరిత్రను సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్, కోటగుళ్ల గైడ్ తాళ్లపల్లి యుగేందర్ గౌడ్ లు వారికి వివరించారు. కోటగుళ్ల అపురూప శిల్ప సంపద తమ ఎంతో ముగ్ధుల్ని చేసిందని యూనివర్సిటీ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. మరోసారి కోటగుళ్లను సందర్శిస్తామని ఈ సందర్భంగా అన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**సిద్ధిపేటలో త్వరలోనే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తాం**

**కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ విశ్వనాథన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ**

అక్షర విజేత సిద్ధిపేట

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా ఎలా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ విశ్వనాథన్ అన్నారు. హైదారాబాద్ లో శనివారం ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ విశ్వనాథన్ ను సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని విశ్వనాథన్ సూచించినట్లు తెలిపారు. సిద్ధిపేట నియోజకవర్గంలోని మండల కేంద్రాలు గ్రామాల అభివృద్ధికోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేశారని అన్నారు.దానితో పాటు సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీయొక్క పరిస్థితులను కూడా తన దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. సిద్ధిపేటలో కాంగ్రెస్ పార్టీ మరింతగా పనిచేయాలంటే నామినేటెడ్ పదవులు త్వరలోనే పూర్తి చేయాలని విశ్వనాథన్ దృష్టికి తీసుకెళ్లినట్లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేస్తున్న వారికి కష్ట కాలంలో వాటిని విడవకుండా నమ్ముకుని కష్టపడి పని చేసిన కార్యకర్తలను అధిష్టానం గుర్తిస్తుందని అన్నారు. కార్యకర్తలు నాయకులకు ఏదైనా సమస్య ఉంటే కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు.



# సుదర్శన చక్రానికి జలాభిషేకాలు

**అట్టహాసంగా సుదర్శన హెూమాలు,ధాన్య,శేయ్యాధివాసములు**
**- ప్రత్యేక అలంకారంలో శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనం**
**- అన్న ప్రసాద దాతలు అర్ధం జ్యోతి లక్ష్మణ్ దంపతులు కుటుంబ సభ్యులు**





అక్షర విజేత గజ్వేల్

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవములు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.రెండవ రోజు శనివారం సుదర్శన చక్ర ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఉదయం మూలవిరాట్ కు మహాస్నాపనము,సుదర్శన హెూమం,ధాన్య,పూల ఫల,శేయ్యాధివాసములు వేద పండితులు తిగుళ్ల సనాతన సారధి మంత్రోచ్ఛనులతో ఆలయ వ్యవస్థాపకులు హనుమంతరావు గీత దంపతులు,తలకొక్కుల రాములు పద్మ దంపతులు,మురికి శ్యాంసుందర్ రావు అరుణ దంపతులు,యంసాని శ్రీనివాస్ సంతోషి దంపతులు నిర్వహించారు.పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని సుదర్శన చక్రానికి జలాభిషేకాలు నిర్వహించారు.అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం అన్న ప్రసాద దాతలు అర్ధం జ్యోతి లక్ష్మణ్ దంపతులు కుటుంబ సభ్యులు నిర్వహించారు.ఈ కార్యక్రమనికి కీ.శే అష్టకాల నరసింహ శర్మ కుమారుడు అష్టకాల విద్యా సాగర్ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేశాయి రాజశేఖర శర్మ,కార్తీక్ శర్మ,చకిలం పుండరీకం,బెల్దే కృష్ణమూర్తి,మండల బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,బేతి వెంకటరెడ్డి,బేతి నరేందర్ రెడ్డి,బేతి కిష్టారెడ్డి,గచ్చుబాయి సాధుల్ల గౌడ్,బెల్దె అశోక్,కాచం శ్రీనివాస్,బెల్దె వెంకటేష్,బచ్చు ఆంజనేయులు,ఉప్పరి నర్సింగరావు,ఎడెల్లి మల్లేశం,కిష్టగౌడ్,అంబుగౌడ్,బేతి మధుసూదన్ రెడ్డి,తలకొక్కుల ప్రభాకర్,బేతి భాను ప్రకాష్ రెడ్డి,జర్నలిస్ట్ ముమ్మడి దొడ్డచారి,సోమ వెంకటేశం,రవి,శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ భక్త బృందం,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా మహిళా దినోత్సవం



అక్షర విజేత సిద్దిపేట

త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బంది స్రవంతి, రాణి, లక్ష్మీ, కవిత, పూజ, రోహిణి, లను శాలువాతో ఘనంగా సన్మానించి చిరు కానుకలు అందజేసి కేక్ కట్ చేయించి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు మల్లేశం, చంద్రయ్య మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది మహిళా సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు.




## టూ టౌన్ పోలీస్ స్టేషన్లులో ఘనంగా మహిళా దినోత్సవ కార్యక్రమం



అక్షర విజేత సిద్దిపేట


మహిళా దినోత్సవం సందర్భంగా టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బంది అనూష, లావణ్య, పద్మ, మౌనిక, సౌందర్య, మధులత, సంధ్య, చిత్ర లను శాలువాతో ఘనంగా సన్మానించి చిరు కానుకలు అందజేసి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, ఏఎస్ఐ ముత్యం, మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది మహిళా సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు.

## రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించిన త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్



అక్షర విజేత సిద్దిపేట

ఆక్సిజన్ పార్క్ కమిషనర్ కార్యాలయం, రాంపల్లి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు చెత్తా చెదారంతో నిండి ఉండగా రాంపల్లి దారిద్వారా వెళ్లే ప్రయాణికులకు ప్రజలకు రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, పోలీస్ హౌసింగ్ బోర్డ్ ఏఈ రాజశేఖర్, త్రీటౌన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీహరి, కానిస్టేబుళ్లు అశోక్ పరుశరాములు, కలసి జెసిపి మరియు బ్లడ్ డాక్టర్లతో రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు మరియు చెత్తాచెదారాన్ని క్లీన్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా త్రీటౌన్ ఇన్స్పెక్టర్ విద్యా సాగర్ మాట్లాడుతూ రాంపల్లి రోడ్ లో ప్రయాణించే ప్రయాణికులు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా వారి వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.



## వేములవాడ ప్రాంతీయ హాస్పిటల్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..



అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్య, ఆర్ఎంఓ డాక్టర్ రవీందర్, డాక్టర్ అనిల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులందరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. అనంతరం నర్సింగ్ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## ఆలయ రాజగోపురం ప్రాణ ప్రతిష్టకు విరాళం..

అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :



చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన యువకులు ఉపాధి నిమిత్తం దుబాయి వెళ్లి "గ్రామ అభివృద్ధి కమిటీ- దుబాయ్ గ్రూపు" గా ఏర్పడి గ్రామంలో ప్రారంభం కానున్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లోని రాజగోపుర ప్రతిష్టాపన మహెూత్సవానికి వారి వంతుగా శనివారం 54 వేల రూపాయలు ఆలయ కమిటీ చైర్మన్ మాదాడి కిషన్ రావు, ఆలయ ప్రధానార్చకులు కందాలై వెంకట రమణాచార్యుల కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూపు ఆర్గనైజర్స్ కొడగంటి గంగాధర్, మాదం బాబు, వివేకానంద సేవ సమితి సభ్యులు లోకోజి సతీష్, పాటి సుధాకర్, పంచర్పుల దివ్యసాగర్, మూడపల్లి ముఖేష్, జాల గంగాధర్, తోట శంకర్, ఏన్నం శ్రీధర్, దురిశెట్టి రాజు, గ్రూప్ సభ్యులు సకినాల గంగాధర్, కోన నరసయ్య, పులి పర్శరాములు, ఆర్సం సతీష్, బండపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్...



అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని "మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్" సభ్యుల ఆధ్వర్యంలో పలు రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు మహిళలు రాగంపేట పవన (ఇంజనీర్), డాక్టర్ నాగమల్ల పద్మలత (వైద్యులు), బూర సరిత (న్యాయవాదులు), కూనబోయిన పావని (న్యాయవాదులు), స్రవంతి (మీడియా), కొమురవెల్లి మానస (ఉపన్యాసాకులు), హెూమ్ గార్డ్ సుజాత (పోలీస్), కార్మికురాలు లక్ష్మీ (పారిశుద్ధ్యం) లను శాలువాతో ఘనంగా సన్మానించి, మెమోంటో లు అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నగుబోతు రవీందర్, వొడ్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, తోట రాజు, పాత సంతోష్, పొలాస రాజేందర్, గొండ ప్రసాద్, నక్క వేణు, చల్లా సత్తయ్య, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, మధు కవిత తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణ కోసం అంకిత భావంతో పనిచేసిన అందరికీ అభినందనలు



**ఎస్పీ అఖిల్ మహాజన్ ...**
**అఖిల్ మహాజన్ కి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది**



**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పిగా విధులు నిర్వహించిన అఖిల్ మహాజన్ బదిలీ పై ఆదిలాబాద్ జిల్లాకు వెళ్తున్న సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ గిటే మహేష్ బాబా సాహెబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు పరేడ్ (ఫేర్వెల్ పరేడ్) లో ఎస్పి కి పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా శాంతి కోసం రాజీ పడకుండా తనతో పాటు అంకిత భావంతో సమిష్టిగా కృషి చేసినందుకు పేరు పేరునా హోం గార్డ్ ఆఫీసర్స్ నుండి ఉన్నత అధికారుల వరకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి చిన్న అవాంఛనియ సంఘటనలు జరగకుండా, గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా విధులు నిర్వహించిన అందరికీ అభినందనలు తెలిపారు. ప్రజలు సుఖ శాంతులతో ఉండేందుకు తనవంతు పూర్తి స్థాయిలో బాధ్యత నిర్వహించానని అన్నారు. గడిచిన రెండు సంవత్సరాలు జిల్లాలో పని చేసే అవకాశం రావడం సంతోషాన్ని ఇచ్చిందని, సమర్ధవంతంగా పనిచేసిన మధుర స్మృతులతో బదిలీ పై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలందిస్తే గుర్తింపు పొందుతారని, పోలీస్ అధికారులు సిబ్బంది రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ, సిఐ లు, ఆర్.ఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



# రాజీ మార్గం రాజా మార్గం

**జాతీయ మెగా లోక్ అదాలత్‌లో**
**మొత్తం 3073 కేసులు పరిష్కరించబడినాయి**
**డ్రంక్ అండ్ డ్రైవ్, ఎమ్ వి యాక్ట్ యాక్ట్ కేసులు**
**ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు 2747**
**ఈపెట్టి కేసులు, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన**
**మరియు తదితర పెట్టి కేసులు 19**
**మొత్తం కేసులు (3073) పరిష్కరించబడినాయి**

**అక్షర విజేత సిద్ధిపేట**



కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, మరియు ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందు న టార్గెట్ కు మించి కేసులు పరిష్కరించబడినాయితెలిపారు. కేసుల పరిష్కారానికి కృషి రాష్ట్రంలో పదవ స్థానంలో నిలిచినందుకు జిల్లా పోలీస్ అధికారులను సిబ్బందిని కమిషనర్ అభినందించారు.త్వరలో కోర్టు సిబ్బందికి,ప్రతిరోజు మానిటర్ చేసిన ఎస్ఐ నరసింహారావు త్వరలో రివార్డ్స్ అందజేస్తామని తెలిపారు.

# సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్లో ఘనంగా మహిళ దినోత్సవ కార్యక్రమం



**అక్షర విజేత సిద్ధిపేట**

మహిళా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట రూరల్ సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి, ఏఎస్ఐ పరమేశ్వరి, మహిళ సిబ్బంది తార, మమత, లను శాలువాతో ఘనంగా సన్మానించి చిరు కానుకలు అందజేసి స్వీట్స్ పంచి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ, రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళలు తమ శక్తిని చాటుకోని మహిళా సాధికారత సాధించాలి

**జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్...**



**అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

మహిళలు అన్ని రంగాల్లో తమ శక్తిని చాటుకోని మహిళా సాధికారత సాధించాలని జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేములవాడ బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో వేములవాడ మున్నూరు కాపు సంఘంలో బీసీ సాధికారిత సంఘం నేతలు పలువురు మహిళలను శాలువాతో ఘనంగా సన్మానించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, ఉపాధి పరంగా తదితర అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు. మహిళలు మహిళా హక్కులను సంపూర్ణంగా వినియోగించుకోవాలని, పలు సమస్యలు వచ్చినప్పుడు మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలని అందుకు బీసీ సాధికారిత సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని, సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తుందని పొలాస నరేందర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ సాధికారిత సంఘం మహిళ కార్యదర్శులు ముదాం మంజుల, అమిషెట్టి లహరి, జిల్లా మహిళ నేతలు కూసం సాధన, ఉయ్యాల లహరి, బీసీ సంఘం నేతలు ముధాం తిరుపతి, పిన్నింటి హన్మండ్లు, సి హెచ్. రామస్వామి గౌడ్, చెను హేలపతి, ఉయ్యాల భూమయ్య గౌడ్, ఏ. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన గిటే మహేష్ బాబా సాహెబ్

**2020 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అధికారి...**

**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**



రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన ఎస్పీగా గిటే మహేష్ బాబా సాహెబ్ ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా 2020 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన గిటే మహేష్ బాబా సాహెబ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అఖిల్ మహాజన్ నుండి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ గిటే మహేష్ బాబా సాహెబ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని సామాన్యుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన దుండగులను శిక్షించాలి



**అక్షరవిజేత, రాయికల్ :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహాన్ని అవమానించిన దుండగులను వెంటనే శిక్షించాలన్నారు. రాయికల్ మండల కేంద్రంలో జై భీమ్ యూత్ సభ్యులు పట్టణంలోని కోరుట్ల క్రాసింగ్ వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు ,ఈ సందర్భంగా జై భీమ్ యూత్ సభ్యులు మాట్లాడుతూ సారంగాపూర్ మండలం నాగునూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దుండగులను వెంటనే గుర్తించి చట్టపరమైనచర్యలు తీసుకోని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండాచూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చెంగలి గంగాధర్, ఆకు రాజేందర్ ,బైరి రాజేందర్, బురం నర్సయ్య ,ముక్కెర శ్రీనివాస్ ,జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.


# పేకాట ఆడుతున్న వ్యక్తులను పట్టుకున్న పోలీసులు



**అక్షర విజేత: చిగురుమామిడి:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లోని గాగిరెడ్డిపల్లి గ్రామ శివారులో శనివారం సాయంత్రం కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పోలీసులు వెళ్లగా ఎనిమిది మంది వ్యక్తులు వారి వద్ద నుండి 11,700 రూపాయలు,ఐదు ద్విచక్ర వాహనాలు సీజ్ చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందనీ ఎస్.ఐ బండి రాజేష్ తెలిపారు.ఇందులో సుందరగిరి, గాగిరెడ్డిపల్లే గ్రామాలకు చెందిన
కూన తిరుపతి,కూన సురేష్,దల్వాల అనిల్ , పెసరి శ్రీను ,
గంగిపల్లి శ్రీధర్,ఎనగందుల నరేష్,బొల్లి రాజయ్య
సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి లు ఉన్నారని ఎస్. ఐ తెలిపారు

# కాంగ్రెస్ ఎమ్మెల్యేల పని నేనే చేస్తున్నా



**... తెచ్చిన నవోదయను సుదర్శన్ రెడ్డి అడ్డుకుంటున్నాడు**
**...ఎన్ఎస్ఎఫ్ భూములు ప్రైవేట్ వి.. ఆ భూములు ఎలా ఇస్తారు?**
**.. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం మధ్యే పోటీ**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

తెలంగాణకు 7 నవోదయలు మంజూరైతే నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి 2 నవోదయలను తీసుకొచ్చానని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. జిల్లా మధ్యలో ఉండాలనే ఉద్దేశంతో జక్రాన్ పల్లి మండలం కలిగోట్ వద్ద నవోదయ ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తే బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అడ్డుకుంటున్నారని విమర్శించారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు రాకేశ్ రెడ్డి, ధన్ పాల్ సూర్యనారాయణను ఒప్పించి.. కాంగ్రెస్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి నియోజకవర్గమైన నిజామాబాద్ రూరల్ పరిధిలో పెడుతున్నామన్నారు. నవోదయ ఏర్పాటుపై సీఎం రేవంత్ తో, జక్రాన్ పల్లి ఎయిర్ పోర్టు పై కేంద్ర విమానాయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడనని, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేయాల్సిన పనులు తానే చేస్తున్నానని అర్వింద్ అన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఏం చేస్తున్నాడో అర్థం కావడం లేదని, తాను తీసుకొచ్చిన ప్రాజెక్టులను సద్వినియోగం చేసుకోవడం లేదన్నారు.

నిజాం షుగర్స్ ను తెరవనీయుడు..

జక్రాన్ పల్లి మండలం కలిగోట్ లో నవోదయ ఏర్పాటుకు స్థానిక తహసీల్దార్ నుంచి జిల్లా కలెక్టర్, రాష్ట విద్యాశాఖ కమిషనర్ ప్రతిపాదలను సిద్ధం చేస్తే, సుదర్శన్ రెడ్డి వాటిని మార్చి పంపించారని అర్వింద్ అన్నారు. ప్రైవేట్ భూములైన నిజాంషుగర్స్ భూములను నవోదయకు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. అంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యాక్టరీని తెరవదా? అని ప్రశ్నించారు. మద్యం వ్యాపారంలో కొనసాగుతున్న సుదర్శన్ రెడ్డి నిజాంషుగర్స్ ను తెరవకుండా చేసి సొంతంగా ఇథనాల్ ఫ్యాక్టరీ పెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నిజాంషుగర్స్ భూములను నవోదయకు ఇచ్చే అవకాశం లేదని అధికారులు ఒక దిక్కు చెబుతున్నా.. వారి మాటలను పెడచెవిన పెట్టిన సుదర్శన్ రెడ్డి కేవలం నవోదయను అడ్డుకోవడం, నిజాంషుగర్స్ ను తెరవకుండా చేయడం లక్ష్యంగా కేంద్రానికి ప్రతిపాదనలను మార్చి పంపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దిగజారుడు రాజకీయాలు చేసే సుదర్శన్ రెడ్డికి హెూం మినిస్టర్ పదవి కావాల్నా..? అని ఎద్దేవా చేశారు. ప్రతి అధికారిని, నాయకులు, కార్యకర్తలను, సాధారణ ప్రజలను మతం పేరుతో తిట్టడమే సుదర్శన్ రెడ్డి పనిగా పెట్టుకున్నారన్నారు. సుదర్శన్ రెడ్డి వంటి వ్యక్తిని నమ్ముకుని నట్టేట మునుగొద్దని సీఎం రేవంత్ కు హితవు పలికారు.

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం మధ్యే పోటీ ఉంటుందని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని స్టేడియం ను సుదర్శన్ రెడ్డి నాశనం చేశాడన్నారు. జిల్లా కేంద్రంలో స్టేడియం లేకుండాపోయిందని అన్నారు. ముస్లిం ఓట్ల కోసమే బోధన్ లో నవోదయ పెట్టాలని సుదర్శన్ అంటున్నాడన్నారు. కాంగ్రెస్ కు స్థానిక సంస్థలతోపాటు మున్సిపల్ ఎన్నికల్లో సీట్లు గెలిచే పరిస్థితి లేదని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ విషయం తేటతెల్లమైందన్నారు. నిజామాబాద్ జిల్లాలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి 85శాతం ఓట్లు వచ్చాయని అన్నారు. కాంగ్రెస్ నాయకులు జెడ్పీటీసీ, ఎంపీటీసీ టికెట్ల కోసం నన్ను తిడుతున్నారు. మీకు టికెట్ లు వచ్చినా గెలిచే పరిస్థితి లేదని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. తమ పార్టీ టికెట్లకు తీవ్ర పోటీ ఉందని అర్వింద్ పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి తదితరులున్నారు.



## నలబైఎనిమిది గంటలలో ట్రాన్స్ పోర్టు కార్యాలయం చోరికి పాల్పడిన దొంగల పట్టివేత



అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి

నిజామాబాద్ నగరంలోని మూడవ టౌన్ పరిధిలోని నాందేవ్ వాడలో సాయి బాలాజీ ట్రాన్స్ పోర్టులో చోరికి పాల్పడిన దొంగలను నలబై ఎనిమిది గంటలలో పట్టుకున్నట్టు నిజామాబాద్ ఎసిపి రాజా వేంకట్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ ఎసిపి కార్యాలయంలో శనివారం ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎసిపి మాట్లాడుతు.. ఈ నెల 6న తెల్లవారు జాము ప్రాంతంలో నాందేవ్ వాడలోని సాయి బాలాజీ ట్రాన్స్ పోర్ట్ లో దొంగలు తలుపు తాళం ద్వసం చేసి బీరువాను బద్ధలుకోట్టి అందులోని రు.10 లక్షలను ఎత్తుకేళ్లారు. ట్రాన్స్ పోర్టు యాజమాని ఇచ్చిన పిర్యాదు మేరకు నగర సిఐ రాజశేఖర్ రాజు, స్థానిక ఎస్ఐ హరిబాబు, సిసిఎస్ సిఐ సురేష్ , రవింధర్ ల అధ్వర్యంలో దొంగల కోసం వేట సాగించారు. శనివారం ఉదయంనగరంలోని దుబ్బ బైపాస్ రోడ్డులోని వాహనాలను తనిఖీ చేస్తుండగా ఆటోలో నాగారం దోడ్డి కోమురయ్య కాలనికి చెందిన షేక్ సాదక్ అలియాస్ సాధిక్ ( 14 చోరి కేసులలో నిందితుడు), సురేకర్ ప్రకాష్ ( 4 చోరి కేసుల నింధితుడు), సాయినాథ్ విఠల్ రావు (3 చోరిల కేసుల నిందితుడు) నాగారంలోని 50 క్వార్టర్స్ కు చెందిన సయ్యద్ సాదుల్లా( 15 దోంగతనల కేసులో నిందితుడు) అనుమానస్పధంగా వెలుతుండగా పట్టుకుని విచారించడంతో ట్రాన్స్ పోర్టు ఆఫీస్ దోంగతనం కేసు కోలిక్కి వచ్చింది. వారినుంచి రూ.10 లక్షల 17,500 నగధు, ఆటో ను స్వాధినం చేసుకున్నారు.నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎసిపి తెలిపారు.

## ఇద్ధరు దొంగలను అరెస్టు చేసిన పోలీసులు

**గొలుసు దొంగతనాల కేసులు కొలిక్కి**
**బంగారు గోలుసులు స్వాధినం**

అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి

నిజామాబాద్ నగరంలోని నాల్గవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో, మాక్లూర్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో, నిర్మల్ జిల్లా బాసర పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ లకు, నిర్మల్, అదిలాబాద్ జిల్లాలో బైక్ దోంగతనాలకు పాల్పడి తప్పించుకు తిరుగుతున్న ఇద్ధరు దోంగలను పట్టుకున్నట్టు నిజామాబాద్ ఎసిపి రాజా వేంకటర్ రెడ్డి తెలిపారు. శనివారం ఎసిపి కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు...గతేడాది డిసెంబర్ 12న నిజామాబాద్ నగరంలోని బోర్గాం( పి) కి చెందిన దుమాల లక్ష్మిబాయి ఓంటరిగా నడుచుకుంటు వేళుతుండగా ఇద్ధరు వ్యక్తులు బైక్ పై వచ్చి గోలుసు తెంపుకేళ్లారని పిర్యాదు చేసినట్లు ఎసిపి తెలిపారు. బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యప్తులో భాగంగా నాల్గవ టౌన్ ఎస్ఐ శ్రీకాంత్ అధ్వర్యంలో మహరాష్ట్రలోని ధర్మబాద్ కు చెందిన షేక్ ఇమ్రాన్ అలియాస్ అబ్బు, షేక్ అర్బాజ్ అలియాస్ మాయాలు ప్రస్తుతం బాసరలోని శారధా నగర్ లో నివాసం ఉండి చోరిలకు పాల్పడినట్లు సాంకేతిక సహాయంతో పట్టుకున్నారు. మహరాష్ట్రలోని నాందేడ్ జిల్లాకు చెంది అమన్ అలియాస్ అమన్ ఫటేల్ పరారీలో ఉన్నారని ఎసిపి తెలిపారు. దోరికిన ఇద్ధరు దోంగల వద్ద మూడు గోలుసులు ( 50 గ్రాముల ), ఒక బైక్ స్వాధినం చేకున్నారు . అమన్ పటేల్ కోసం గాలిస్తున్నారు. ముగ్గురు కలిసి గోలుసు దోంగతనాలు, బైక్ లకు చోరికి పాల్పడిన కేసులు ఎనిమిది కోలిక్కి వచ్చాయని ఎసిపి తెలిపారు. ఇద్ధరిని అరేస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎసిపి పేర్కోన్నారు.



printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com